వలిగొండ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మాజీ జడ్పీటీసీ రాములు

బీఆర్ఎస్‌లోకి వలసల జోరు

భువనగిరి అర్బన్, నవంబర్ 8 : వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసల జోరు కొనసాగుతున్నది. బుధవారం భువనగిరిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గోదా రాహుల్‌గౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేసి సుమారు 200 మంది అనుచరులతో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్‌గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్‌గౌడ్, నాయకులు జెక్క రాఘవేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, గోదా శ్రీను, గోదా నరేందర్, శ్రీను పాల్గొన్నారు. భువనగిరి పట్టణ కేంద్రంలోని 1, 15, 16 వార్డుల్లో బీజేపీ, కాంగ్రెస్‌కి చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.

వలిగొండ : వలిగొండ మాజీ జడ్పీటీసీ కుసంగి రాములు భువనగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమతానరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, సోలిపురం సాగర్‌రెడ్డి, పల్సం రమేశ్, చెరుకు శివయ్య, మాద శంకర్‌గౌడ్ పాల్గొన్నారు. అదే విధంగా వర్కట్‌పల్లికి చెందిన వివిధ పార్టీల నుంచి 15 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వంగాల వెంకన్న, సర్పంచ్ మీసాల శేఖర్, గుండు స్వామి గంధమల్ల బాలయ్య, మీసాల ఆంజనేయులు, గంధమల్ల ముత్యాలు, మీసాల స్వామి, గూడూరు పెద్దిరెడ్డి, గూడూరు రాంరెడ్డి, శ్రవణ్, గంధమల్ల ధానయ్య, మీసాల నర్సింహ పాల్గొన్నారు.

శివారెడ్డిగూడెంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 8 : మండలంలోని శివారెడ్డిగూడెంలో కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు నాయకులు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోట మల్లారెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మన్నెం రంగారెడ్డి, వారాల దిగంబరరెడ్డి, షేక్ సలీం, కమల్, షరీఫ్ ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పీసర్ల మంజులామహిపాల్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సరసాని నర్సిరెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది

- దూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమారాచార్యులు

శివకుమారాచార్యులు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 8 : రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తుందని దూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందోజు శివకుమారాచార్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో వినూత్న పథకాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దూప దీప నైవేద్య అర్చకుల సమస్యల పరిష్కరించిన మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. భువనగిరి నియోజకవర్గంలో ఎన్నడూ చూడని అభివృద్ధి జరిగిందని తెలిపారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ మల్లాపురం గ్రామ ఉపాధ్యక్షుడిగా గౌడ శ్రీశైలం

యాదగిరిగుట్ట, నవంబర్ 8 : మండలంలోని మల్లాపురం బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడిగా గౌడ శ్రీశైలాన్ని నియమిస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో నియామకపత్రం అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య పాల్గొన్నారు.

రాబంధుల పార్టీ కాంగ్రెస్

- ఆ పార్టీని నమ్మి ఓటేస్తే గోసపడతారు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి

వేములకొండలో ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి

వలిగొండ, నవంబర్ 8 : ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని బుధవారం మండలంలో మత్స్యగిరి లక్ష్మీనరసింహుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని వేములకొండలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి నివాళులర్పించారు. అనంతరం ముద్దాపురంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి అధికారం చేపట్టి దక్షిణాది రాష్ట్రాల్లో మొదటి సారిగా చరిత్ర తిరగరాయబోతున్నారని, సంక్షేమ పథకాల మీద ప్రజలకు నమ్మకముందన్నారు. కాంగ్రెస్ రాబందుల పార్టీ అని దాని పప్పులేమి తెలంగాణలో ఉడకవని, అసత్య ప్రచారాలను, అపోహలు నమ్మి మోస పోద్దని ఓటర్లకు సూచించారు. స్థానికుడని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అధికార ఆకాంక్ష తప్ప చిత్తశుద్ధిలేదని, ఓట్లు దండుకోవడం కోసం యువతను మభ్యపెట్టి, ప్రజలను పెడదోవ పట్టిస్తున్నాడని విమర్శించారు. వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్న నాయకుడితో జాగ్రత్తగా ఉండాలన్నారు. భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కృషి చేస్తున్నారని, ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమతానరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, సర్పంచ్ బోడ లక్ష్మమ్మాబాలయ్య, ఎంపీటీసీ సామ రాంరెడ్డి, కేశిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, ఆకుల వెంకన్న, ఎలిమినేటి జంగారెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, ఏనుగు అంజిరెడ్డి, సోలిపురం సాగర్‌రెడ్డి, కుసంగి రాములు, ఎడ్ల నిరంజన్‌రెడ్డి, అంబటి మోహన్, కేశిరెడ్డి జనార్దన్‌రెడ్డి, మాద శంకర్‌గౌడ్, డేగల పాండరి, రత్నయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

వర్కబీపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 8 : బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య బుధవారం మండలంలోని వడపర్తి, హన్మాపురం, మన్నెవారిపంపు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు బీఆర్ఎస్ కార్యాలయాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్, సర్పంచులు ఎడ్ల రాజిరెడ్డి, బోయిని పాండు, వడపర్తి ఎంపీటీసీ ఉడుత శారదాఆంజనేయులు, గ్రామశాఖ అధ్యక్షులు రాగాల శ్రీనివాస్, పైళ్ల దేవేందర్‌రెడ్డి, వంగేటి కొండల్‌రెడ్డి, ఆముదాల రమేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలిగొండ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన కుమార్తె పైళ్ల మన్వితారెడ్డి మండలంలోని వర్కట్‌పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని నెమరగోములలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆముదాల పాండు గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలో పలు వార్డుల్లో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మీశ్రీనివాస్, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, జిల్లా నాయకులు తడక రమేశ్, యువజన విభాగం నాయకులు చింతకింది కిరణ్, దంతూరులో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షురాలు బత్తుల మాధవీశ్రీశైలంగౌడ్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, గుండు మధు, కర్నాటి రవీందర్, దేవరాయ కుమార్, కుడికాల అఖిలా బలరాం, దంతూరు సర్పంచ్ దొటి కుమార్, నాయకులు కొట్టం కరుణాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిలువేరు బాలనరసింహ, గునిగంటి మల్లేశంగౌడ్, సీత శ్రవణ్, దోర్నాల గణేశ్, కొమ్ము శ్యాము, పెద్దల శేఖర్, వంగూరు పెంటయ్య, ప్రభాకర్, సిద్ధగోని లింగ స్వామి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్

బీబీనగర్ : నెమరుగోములలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్ : మన్నెవారిపంపులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : దంతూరులో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షురాలు మాధవీశ్రీశైలంగౌడ్